తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
10 మే 2025
పేజీలు : 10


# ఇష్టారాజ్యంగా కొనుగోలుదారులు

- మహిళ సంఘాల పేర్లతో వడ్ల కొనుగోలు
- కేంద్రాలలో దళారుల చెయ్యి వాటం ?



**గద్వాల్ రూరల్ మే9 జనంసాక్షి**
జోగులాంబ గద్వాల జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రైతుల పండించి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యంపై సంచికి 1 కేజీ, 2 కేజీల వరకు తరుగు తీస్తూ.. హమాలీ 20 రూపాయలు వసూలు చేస్తూ దందాలు నిర్వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. వడ్ల కేంద్రాల వద్ద తూకంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయని, కాంటాలలో డిజిటల్ సంఖ్యలు కూడా స్పష్టంగా కనిపించకపోవడంతో ఇదే అదును చేసుకొని రైతులను కొనుగోలుదారులు విచ్చలవిడిగా మోసం చేస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. వడ్ల కేంద్రాల వద్ద పర్యవేక్షణ కూడా లేకుండా పోయిందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. సన్న బియ్యం పంపిణీ కొరకు రైతుల నుంచి 500 రూపాయలు బోనస్ ఇచ్చి వడ్లను కొంటుంది దీనిని అదునుగా చేసుకుని కొంతమంది మిల్లర్లు,అధికారుల సహాయంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తున్నారని పేర్కొంటున్నారు. మహిళ సంఘాల పేరులతో సంఘాలకు సంబంధి ంచిన మహిళలు ఎవరు లేకపోవడం వడ్ల కొనుగోలు కేంద్రాలలోఈ దళారులు ఎవడొస్తే నాకేంటి అనే రీతిలో కొన్ని మిల్లులకు వడ్లను తరలిస్తున్నట్లు అక్కడ ఉన్న కొందరు వాపోతున్నారు. ఈ విషయంపై డిఎస్ఓకు చరవాణి ద్వారా సంప్రదించగా అందుబాటులో లేకపోవడం ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయగలరని రైతులు వేడుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దు

## ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి ◆ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 9 (జనం సాక్షి)**
ధాన్యం కొనుగోలులో జాప్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. కొండాపూర్ మండలం, గొల్లపల్లి గ్రామంలో పీఏసీఎస్ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గోడౌన్, జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహక రిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందు బాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని,



హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవ హరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగ కుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బం దులకు గురికాకూడదని, నిర్ణీత గడువులోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వ యంతో కృషి చేయాలని హితవు పలికారు. ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ, మిల్లుల వద్ద అన్ లోడింగ్‌లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు, రెవెన్యూ అధికా రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్‌గా బాలసాయి ప్రసాద్



**తూప్రాన్ మే9(జనం సాక్షి):**
జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా చైర్మన్‌గా బాలసాయి ప్రసాద్‌కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బాలసాయి ప్రసాద్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతాన్ పల్లి గ్రామానికి చెందిన బాలసాయి ప్రసాద్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ చైర్మన్‌గా మారుమూల గ్రామ ప్రాంతం నుండి నియామకమ య్యారు. తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతా యుతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిం చిన వ్యవస్థాపక జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్‌గా తన ఎంపికకు సహకరించిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ వినియో గదారుల హక్కుల కమిషన్ ద్వారా వినియోగదారులు నేరుగా మార్కెట్లో పాల్గొనేలా చేయడంతో పాటు ప్రజా సంక్షేమా న్ని సాధించడానికి కృషి చేస్తామన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగాలకు చెందిన అన్ని వస్తువులు, సేవలు, జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషన్ పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారుల హక్కులను అమలు చేయుటకు తయారీ దారులు, వ్యాపారులు, విక్రేతలు, సేవల ప్రధాతల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటా నికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వినియోగదారుల చేతుల్లో ఒక ఆయుధం లాగా పనిచేస్తుందని తెలిపారు.

## బడిబాట కరపత్రం ఆవిష్కరణ



**మల్దకల్ మే 9(జనంసాక్షి)**
స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి ఆద ేశాల మేరకు 2025-26 విద్యా సంవత్స రంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా శు క్రవారం బడిబాట కార్యక్రమాన్ని మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి సురేష్ ప్రారంభించారు. గ్రామంలోని జన సమీకరణ గల ప్రాంతాలలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులచే సమావేశం నిర్వహించి ఆ గ్రామంలో గల అందరి విద్యార్థులను పాఠశాలల్లో నమోద య్యేలా చూడాలని కోరారు. అనంతరం బడిబాట కరపత్రం ఆవిష్కరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్, ఉపాధ్యాయులు భాస్కర్,జాకీర్ హుస్సేన్, గీత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్యానికి మద్దతుగా పూజలు






**పాపన్నపేట,మే 09(జనంసాక్షి):**
పహాల్గాం దురాగతానికి బదులుగా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులను మట్టుబెడుతుంది.దేశ సైన్యానికి మద్దతుగా.. విజయం కోసం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం దేవస్థాన అర్చకులు, సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక పూజలు, యాగశాలలో హెూమం నిర్వహించారు.

**చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో..**

**శివ్వంపేట మే 9 జనంసాక్షి:** మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో స్వయం భూగా వెలసిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో త్రివిధ దళాలు విజయం సాధించాలని ఆంజనేయ స్వామి వారికి హనుమత్ ఉపాసకులు దుర్గాప్రసాద్ స్వామీజీ, నర్సా పూర్ భక్తులు ఆంజనేయులుల పర్యవేక్షణలో, ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యం లో భారతదేశం నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూరులో త్రివిధ దళాలు విజయం సాధిం చాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిబ్బంది, హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.





## పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి

**వనపర్తి,మే09 (జనంసాక్షి):**
మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం జిల్లా కేటంద్రమైన వనపర్తి పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఆర్ జీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన నీరజ, పవన్ యాదవ్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మావతి శ్రీనివాస గార్డెన్స్‌లో జరిగిన లలితా దేవి, కిరణ్ కుమార్, లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో జరిగిన మరో వివాహానికి హాజరైన మాజీ మంత్రి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆయన వెంట సింగిల్ విండో చైర్మెన్ రఘు వర్ధన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు టీక్య నాయక్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## పాలెం అటానమస్ డిగ్రీ కళాశాల రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే9(జనంసాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి రాములు తమ అధ్యాపక బృందంతో కలిసి శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా.కె. రాజ్ కుమార్, అడిషనల్ కంట్రోలర్ శాంతి ప్రియ, అనురాధ రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాములు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండవ సెమిస్టర్ లో 43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను కళాశాల వెబ్సైట్‌లో చూసుకోగలరని, పునః మూల్యాంకనం కొరకు ఈనెల 17 వరకు తమ దరఖాస్తులను కళాశాల లో సమర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడిషనల్ కంట్రోలర్ శివ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ నాగరాజు,డాక్టర్ సుష్మ, వెంకటేష్,యాదగిరి,సీనియర్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతులు

**- ప్రధానోపాధ్యాయులు వెంకట్ రమణ**

**కల్వకుర్తి మే 9(జనం సాక్షి)**
కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా కరాటె, నృత్యాలు, కరాటే, రింగ్ బాల్, చెస్, డిజిటల్ క్లాసెస్ వివిధ రకాల ఆటలు శిక్షణ ఇవ్వడం జరుగు ఇస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు,ప్రభుత్వం ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# విద్యార్థులకు స్ఫూర్తి మధు కుమార్

- వైకల్యం శరీరానికి మాత్రమే లక్ష్యసాధనకు కాదు
- శభాష్.. మధు కుమార్ అంటూ కలెక్టర్ కితాబు
- శాలువాతో సత్కారం
- మధుకు ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తాం
- కంప్యూటర్ అందజేసిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 9 (జనం సాక్షి)**
కాళ్లు, చేతులు కోల్పోయినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో పదో తరగతి పరీక్షల్లో 86 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామానికి చెందిన మధుకుమార్ ను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ మధు కుమార్ స్ఫూర్తిదాయాకమన్నారు. పదవ తరగతిలో ఎంతో కష్టపడి ఉత్తమమైన మార్కులు సాధించావని ఇదే స్ఫూర్తిగా ఉన్నత స్థాయి విద్యలో కూడా కష్టపడాలని అన్నారు.

**శభాష్ మధు కుమార్ అంటూ కలెక్టర్ ప్రశంస**
మధు కుమార్ ఉన్నత చదువుల కోసం ఎలాంటి సహకారం అయినా అందిస్తామన్నారు. మధు కుమార్ కు, వారి తల్లిదండ్రులకు శాలువా, పూల బొకేతో సత్కారం చేసి మధు కుమార్‌కు కంప్యూటర్ అందజేశారు. కంకోల్ గ్రామానికి చెందిన మధుకుమార్. కరెంటు షాక్ బారిన పడి మరణాన్ని జయించాడని, ఈ బాలుడు.. ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఏకంగా 86 శాతంతో అంటే 500 మార్కులకు గాను 430 మార్కులు సాధించి వైకల్యం శరీరానికే కానీ లక్ష్యసాధన కాదని నిరూపించాడు అని పేర్కొన్నారు. స్నేహితుడి సాయంతో బడికి వెళుతున్న మధుకుమార్ చాలా దయనీయ పరిస్థితిలోనూ మధుకుమార్ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోలేదనీ కుటుంబసభ్యులు, స్నేహితులు, గురువుల సహకారంతో చదువు కొనసాగించాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మధు కుమార్ తల్లి తండ్రులు, కంకోల్ పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాటరోడ్డును తవ్వేశారని రైతుల ఆందోళన

**- ఎమ్మార్వో జోక్యంతో చల్లారిన వివాదం**

**శివ్వంపేట మే 9 జనంసాక్షి:**
పంట పొలాలకు వెళ్లే కాలిబాట రోడ్డును దౌర్జన్యంతో తవ్వేశారని శుక్రవారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా ఉన్న కాళీబాట రోడ్డును గత ప్రభుత్వాలు పనికి ఆహార పథకం ద్వారా అలాగే ఉపాధి హామీతో నిర్మించిన రోడ్డును ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, గ్రామానికి చెందిన గడీల సుదర్శన్ రావు, నవీన్ రావ్‌లు పోలీస్ ప్రొటెక్షన్‌తో ఇటీవల సర్వే చేపట్టారు. శుక్రవారం అధికారుల సహకారంతో 20 సంవత్సరాల నుండి ఉన్న రోడ్డును ధ్వంసం చేసి తవ్వేశారని గ్రామస్తులు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అక్రమంగా తమ భూములను ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని రైతులు తెలిపారు. అక్కడ ఆందోళన జరుగుతుందన్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ కమలాద్రి, ఆర్ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురికి సర్ది చెప్పి పంట పొలాలకు వెళ్లే రోడ్డును పునరుద్ధించారు. రెండు రోజులు సెలవులు ఉన్నాయని, సెలవులు పూర్తికాగానే, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ



చేపట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అప్పటివరకు ఎవరు గొడవలకు ఆందోళనకు దిగకుండా, యధావిధాస్థితిని కొనసాగిస్తూ, శాంతియుతంగా ఉండాలని తాసిల్దార్ నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. అంతకుముందు గడిల నవీన్ రావు మాట్లాడుతూ ఈ భూమిని తాము ముస్లింల నుంచి కొనుగోలు చేశామని ఈ భూమి మా పేరిట పట్టా కూడా ఉందన్నారు. రెండు రోజుల క్రితం ఈ భూమిలో ఏడి సర్వే కూడా చేయించి వివాదం లేకుండా చేసిన తర్వాత కూడా నాక్షబాట రోడ్డు అని కొంతమంది వివాదం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

## ఘనంగా పూర్ణాహుతి



**నంగునూరు, మే 9 (జనం సాక్షి)**
మండలంలోని నర్మెట గ్రామంలోని శ్రీ లక్ష్మణ సమేత సీతారామ చంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శనివారం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాళ్ల బండి రమణాచారి, నాయిని రవీందర్ రెడ్డి, నార్లపురం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పుప్పాల నారాయణ తదితరుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంగా స్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే అన్లోడింగ్ చేయాలి

**- తూప్రాన్ డివిజన్‌లో రెండున్నర లక్షల క్వింటాల్ల వడ్ల కొనుగోలు**

**- ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ మే 9 (జనం సాక్షి):**
తూప్రాన్ డివిజన్ పరిధిలో ఆరు మండలాల్లో మొత్తం 81 వడ్ల కొనుగోలు కేంద్రాలకు గాను 80 కేంద్రాలలో వడ్ల కొనుగోలు ప్రారంభమైనదని, మనోహరాబాద్ మండలంలోని పోతారం కేంద్రంలో వరి కోతలు ఇంకా మొదలుకాలేనందున వడ్ల కొనుగోలు ఇంకా ప్రారంభించలేదని తూప్రాన్ ఆర్డీవో శ్రీ జయ చంద్రా రెడ్డి తెలిపారు. చేగుంట మండలంలో మొత్తం 27 కేంద్రాలలో అత్యధికంగా సుమారు లక్షా మూడు క్వింటాలు ధాన్యం సేకరణ జరిగినదనీ, వెల్దుర్తి మండలంలో 22 కొనుగోలు కేంద్రాలలో 65 వేల క్వింటాలు , నార్సింగి మండలంలో 11 కేంద్రాలలో 44267 క్వింటాలు, మాసాయిపేట మండలంలోని 6 కేంద్రాలలో 16351 క్వింటాలు, తూప్రాన్ మండలంలో 11 కేంద్రాలలో 17112 క్వింటాలు కొనుగోళ్ళు పూర్తి అయినాయని ఆర్డీవో తెలిపారు. డివిజన్‌లోని రెవిన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వడ్ల కొనుగోలు సజావు గా జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నారని ఆర్డీవో తెలిపారు. పౌర సరఫరాల శాఖా వారి వెబ్సైట్ అయిన ఓ.పి.ఎం.స్‌లో కొనుగోళ్ల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయిస్తూ, రైతుల ఖాతాలలో ఎప్పటికప్పుడు డబ్బులు జమా అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారని, జిల్లా



కలెక్టర్ నిరంతర పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ శాఖల కృషి వలన రికార్డ్ సమయంలో రెండున్నర లక్షల క్వింటాల్ ధాన్య సేకరణ సాధ్యం అయిందని ఆర్డీవో తెలిపారు. ప్రెస్మీలలు ధాన్యం రాగానే వెంటనే అన్లోడ్ చేయాలని సూచించారు తూప్రాన్‌లోని నవదుర్గ, సాయినాథ్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు

# పేదలకు సీఎం రిలీఫ్ వరం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ మే 09 (జనంసాక్షి) :** పేదలకు సీఎం రిలీఫ్ వరం లాంటిదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల వెల్దండ మండలంలోని రాఘాయిపల్లి గ్రామంలో రాయకంటి గిరి రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురి కావడం జరిగింది. వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును అందించారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, చంద్రమోహన్ రెడ్డి, మాజీ మండల్ బిఆర్ఎస్ అధ్యక్షులు జోగయ్య, మధుసూదన్ రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి,కొండల్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,జంగ్లీ ఆనంద్, ప్రవీణ్, శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్,రాజు, రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ర్యాంకర్‌కు ఘన సన్మానం

**సంగారెడ్డి మే 9 (జనం సాక్షి) :** పదవ తరగతి పరీక్ష ఫలితాలు రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని శ్రావణి (593)ని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు విద్యార్థినికి శాలువతో సత్కరించి మెమెంటో అందజేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ.. ఈ మధ్యన విడుదలైన పదవ తరగతి వార్షిక పరీక్షలు సంగారెడ్డి జిల్లా విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంకులు సాధించడం అభినందనీ యమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో చేయూతనివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, యువజన అధ్యక్షుడు, కంది మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మహిళ అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, జ్యోతి, మాధవి, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పశుగ్రాసం దహనం



**నంగునూరు, మే 9 (జనం సాక్షి)** ప్రమాదవశాత్తు పశుగ్రాసం దహనం అయిన ఘటన నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. సిద్దన్నపేట గ్రామానికి చెందిన బంక మహిపాల్ అనే రైతు ఇటీవల మూడు ఎకరాలలో వరి కోశారు. ట్రాక్టర్‌తో గడ్డిని మోపులు చుట్టించారు. చుట్టించిన గడ్డిని 300 మోపులుగా చుట్టి వ్యవసాయ క్షేత్రంలో గడ్డివామి పెట్టాడు. తాను పెంచుకుంటున్న ఆయిదు పాడి గేదెలకు పశు గ్రాసం కోసం నిల్వ చేశాడు. శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలో పనులు ముగించుకుని మధ్యాహ్నం భోజనం చేయడానికి ఇంటికి వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గడ్డికి నిప్పు అంటుకుని దగ్ధం అయ్యింది. మంటలను గమనించిన చుట్టుపక్కల వ్యవసాయ క్షేత్రాలకు చెందిన రైతులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూనే, మహిపాల్‌కు ఫోన్లో సమాచారం అందించారు. వెంటనే వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న మహిపాల్ అక్కడి రైతుల సహాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినా మంటలు ఆరకపోవడంతో వ్యవసాయ బావుల విద్యుత్ మోటార్లు ఆన్ చేసి పక్క వ్యవసాయ క్షేత్రాలకు మంటలు విస్తరించకుండా ఆర్పివేశారు. అప్పటికే గడ్డి పూర్తిగా దగ్ధమైంది. గడ్డి పూర్తిగా కాలిపోవడంతో పాడి పశువులకు పశుగ్రాసం ఇబ్బందిగా మారిందని రైతు మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## రక్తదానం ప్రాణదానం

### సన్ రైస్ హాస్పిటల్ సౌజన్యంతో రక్తదాన శిబిరం



**సంగారెడ్డి టౌన్ మే 9 (జనం సాక్షి)** రక్తదానం ప్రాణదానమని సన్ రైస్ హాస్పిటల్ యజమాన్యం స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ స్వామి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి పట్టణ కేంద్రంలో సన్ రైస్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్ రైస్ హాస్పిటల్ సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్ హాజరయ్యారు. డాక్టర్ స్వామి గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని గత పది సంవత్సరాలుగా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ డైరెక్టర్ సంతోష్ గౌడ్, డాక్టర్ మల్లిక, రాములు గౌడ్, డాక్టర్ మహేష్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ కృష్ణ మరియు హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికునికి రూ.18 లక్షలు ఇప్పించిన సిఐటియు



**పటాన్చెరు మే 9 (జనంసాక్షి) :** పటాన్చెరులోని అగర్వాల్ రబ్బర్ పరిశ్రమలో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదం జరిగి రెండు చేతులు కోల్పోయిన కార్మికునికి డబ్ల్యు సి కింద శుక్రవారం నాడు 18 లక్షల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ ఇప్పియ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కే రాజయ్య మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఆదుకోవడానికి పరిశ్రమ యాజమాన్యాలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికులు నిరంతరం పరిశ్రమ అభివృద్ధి కోసమే పని చేస్తారని అటువంటి కార్మికులు ప్రమాదాలు జరిగినప్పుడు యజమానులు తప్పించుకోకూడదని ఆయన కోరారు, కార్మికులను ఆదుకోవడం ద్వారానే ఇతర కార్మికులు కూడా ఉత్సాహ oగా పనిచేస్తారని ఆయన అన్నారు. పరిశ్రమ హెచ్ఆర్ కిషోర్ శర్మ, యూనియన్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమ యజమానం కార్మిక కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా యూనియన్ నాయకులు బి వి సత్యనారాయణ, రవీంద్రుడు, చేతులు కోల్పోయిన కార్మికుడు అభిషేక్, వాళ్ళ తల్లి పరిశ్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**వీపనగండ్ల, మే 10 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పుల్గర్చర్ల గ్రామంలో అతి పురాతనమైన గుడిలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు అందరూ కలిసి నూతన ఆలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మనిషి జీవిత చక్రంలో ఆధ్యాత్మికం ఒక భాగమని అన్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామ పెద్దలతో పాటు గ్రామస్తులు దాతలు కలిసి రావాలని ఆలయ నిర్మాణంలో భాగస్తులు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎద్దుల వెంకటరెడ్డి, గుబ్బ బాల నారాయణ బుసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎద్దుల సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మాణిక్య రెడ్డి, శీను సుధాకర్, వడ్డే తిరుపతయ్య, నరేష్, బర్కలి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటస్వామి, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రాధాకృష్ణ



**వీపనగండ్ల, మే 9 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన సిపిఎం మాజీ వార్డ్ మెంబర్ జక్కుల ఆశన్న, సుమిత్ర దంపతుల కుమారుడైన వంశి వివాహానికి కేవీపీఎస్ రాష్ట్ర సహకార దర్శి డి.రాధాకృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పానగల్ మండల ప్రధాన కార్యదర్శి డి రాముడు, బి వెంకటేష్, కురుమయ్య, వంశీ, గంగన్న, మోహన్, మధు, నాగేష్, కండక్టర్ రాముడు, దయ్యపు మురళి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సింధూర్ ఆర్మీకి సెల్యూట్

- బీసీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి అంబటి



**చేర్యాల మే 09 (జనంసాక్షి) :** జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్ వద్ద 15 రోజుల క్రితం హిందూ పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల బీసీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి అంబటి ఆంజయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆర్మీకి సెల్యూట్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదులకు గట్టి బుద్ధి చెప్పిందని, ఇలాంటి చర్యలు దేశ భద్రతకు మేలుచేస్తాయని అన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా టెర్రరిస్టులను పెంచిపోషించే ధోరణిని విడనాడాలన్నారు.



## దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో మే 09 జనంసాక్షి**

గోపాల్పేట మండల కేంద్రంలో దంత వైద్యులు జోషిరావు, స్వర్ణ దీపిక లు నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే ఇలాంటి వైద్యశాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఉన్నత చదువులు చదివి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించేం దుకు ముందుకు వచ్చిన వైద్య దంపతులను ఇద్దరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, గోపాల్పేట మండల కేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్న , కొంకి వెంకటేష్,పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి,పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**మక్తల్, మే 09 (జనంసాక్షి) :** ఊట్కూరు మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్‌ను శుక్రవారం మక్తల్ పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ గౌడ్‌ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఊట్కూర్ జడ్పిటిసి స్థానంతో పాటు మండలంలోని అన్ని ఎంపిటిసిలు, సర్పంచ్ స్థానాలను బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు అన్నారు. నాయకులు జయానంద్ రెడ్డి, రమేష్, నల్లె నరసప్ప, తిమ్మప్ప, బస్వరాజ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**

**వీపనగండ్ల మే 10 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామ ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం మే 20న మండల కేంద్రాల్లో జరుగు ధర్నాలో వందలాది మంది పాల్గొనాలని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ ఉపాధి హామీ చట్టాలను హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని ఉపాధి హామీ కూలీలకు ఎండాకాలంలో ప్రత్యేకంగా అలవెన్స్ ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించు కోవాలని ప్రభుత్వ కుట్రలను భగ్నం చేయుటకు మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో భాగంగా వీపనగండ్ల మండలంలో కార్మిక, రైతు, కూలీలు పాల్గొని చేసే ధర్నాకు సిపిఎం పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని, కూలీలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున మహా ధర్నా లో పాల్గొని నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# పోలికపాడులో 'రైతు ముంగిట్లో '

**రేవల్లి, మే 09 (జనంసాక్షి)**




గోపాల్ పేట మండలంలోని పోలికపాడు గ్రామంలో రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువుగా పెంచి, కలియ దున్నడం వలన యూరియా, డీఏపీ వాడకం తగ్గించడం, కానుగ, వేపాకులు, దుక్కిలో వేసుకోవడం తక్కువ కాల పరిమితి పంటలు సాగు చేయడం, వాతా వరణానికి అనుకూలంగా పంటల మార్పిడి చేయ డం, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న పంటలు పండించడంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఉద్యాన విభాగం శాస్త్రవేత్త మాట్లాడుతూ పంటల సాగుకు ఏరియా మోతాదుకు మించకుండా ఉండాలి అని అన్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, భూసార పరీక్షలు ఎరువులు ఉండాలని ఎక్కువ సేంద్రియ ఎరువులైన పశువుల పేడ వానపాములు ఎరువు వేయాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట వేసుకునే విధానం మార్కెటింగ్ సదుపాయం పంటపై వచ్చే ఆదాయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కరుణశ్రీ, సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు, సత్య శీలా రెడ్డి, వ్యవసాయ కళాశాల నుంచి హరీష్ కీటక విభాగం, బి పరమేశు మృతిక విభాగం, వ్యవసాయ విద్యాలయం విద్యా ర్థులు, పొల్కేపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 'మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై పాటుపడతాం'




**మక్తల్, మే 9 (జనంసాక్షి)**

మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై తమ వంతు పాటుపడతామని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, 2024- 25 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భ ంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని మైనార్టీ పెద్దలు ఎంతగానో అభినందిస్తూ సన్మానించారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం మత పెద్దలు మైనార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల యందు తీసుకోవాల్సిన పనులు, పాఠశాల డెవలప్మెంట్ పనుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా తమ వంతు కృషి చేస్తామని మైనారిటీ పెద్దలు తెలియజేశారు. ఈ సంవత్సరము పదవ తరగతి, ఇంటర్మీడియట్ యందు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ ఏలిజబెత్ రాణిని, అధ్యాపకులైన ఆఫీస్ సబార్డినేట్ అస్మా, బాటని జూనియర్ లెక్చరర్ గోరీలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమత పెద్దలు మౌలానా అలిమ్ కౌసర్, ఖాజీ షాబుద్దీన్, ఏఎంసీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, మొహమ్మద్ ఫయాజ్, మాజీ కౌన్సిలర్ అన్వార్ హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు మన్నాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్‌కు ఎమ్మెల్యే మెగా రెడ్డి సన్మానం

**శ్రీరంగాపూర్ మే 9 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామానికి చెందిన మధుగాని రామ్ చరణ్ తండ్రి మధుగాని స్వామికీ 522/600 మార్కులు సాధించిన విద్యార్థిని జిల్లా పరిషత్ హైస్కూల్ కంచిరావుపల్లి పాఠశాల టాపర్గా నిలిచిన సందర్భంగా అట్టి విద్యార్థిని గురువారం వనపర్తి నియోజ కవర్గం ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి విద్యార్థిని సన్మానించారు. ముమ్ముందు అత్యధిక ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే మదగని రామ్ చరణ్‌కు సూచించారు.



## శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు

**జడ్చర్ల, మే 9 (జనం సాక్షి):**



జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట దాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శు క్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోనెల నరేందర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, గోనెల జయ శ్రీవాత్సవ్, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి అభినందనలు

**- మండల మాజీ జెడ్పిటిసి డా. దాప్యా విజితా రెడ్డి**

**వెల్దండ మే 09 (జనంసాక్షి) :**



భారత సైన్యానికి మండల మాజీ జెడ్పిటిసి తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ దాప్యా విజితా రెడ్డి అభినందనలు తెలిపారు. ఉగ్ర వాదంపై పోరాటంలో న్యాయమైన మార్గా లను అవలంబించినందుకు భారత ప్రభు త్వాన్ని, ముఖ్యంగా భారత సైన్యాన్ని ఆమె అభినందించింది. భారత సైన్యం చూపిన నియంత్రణ, నైపు ణ్యం, నైతిక విలువలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుకుంటూ ధన్యవాదాలు తెలిపారు.

# రసాయన ఎరువుల తగ్గింతో అధిక లాభాలు

**వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్**

**తూప్రాన్ మే 9 (జనం సాక్షి):**
రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సాగు ఖర్చును తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ యూనివర్సిటీ సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాస్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లిలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు సూచించారు. విత్తనాలు ఎరువులు పురుగుల మందులు కొనేటప్పుడు దుకాణ దారి నుండి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని వాటిలో ఏమైనా నష్టం జరిగితే నెక్స్ట్ పరిహారం పొంది అవకాశం ఉంటుందని అన్నారు. సాగునీరు ఆదా చేసుకుని పంట మార్పిడి పాటించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడాలని సేంద్రియ ఎరువుల వల్ల అధిక దిగుబడి రావడంతో పాటు భూమి సారంగా ఉంటుందని అన్నారు. ఖాళీ స్థలాలలో చెట్లని పెంచి సుస్థిర ఆదాయాన్ని పొందాలని పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో





ప్రొఫెసర్ జయశంకర్ విజయలక్ష్మి, శాస్త్రవేత్త వినయ్, వ్యవసాయ అధికారులు స్రవంతి, సంతోష్ కుమార్, రఘునాథ్, విజయలక్ష్మి, ఏఈఓ సచిన్, మండల యూత్ ప్రెసిడెంట్ నవీన్ పామాయిల్ తోటలపై అవగాహన కల్పించిన లివ్ పాన్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ కుమార్ రైతులు పాల్గొన్నారు. రైతులు అడిగిన విషయాలను శాస్త్రవేత్తలు సమాధానాలు చెప్పారు.

# తెలంగాణ టిడిపి పార్టీ కమిటీ ఎంపిక



**తూప్రాన్ మే 9(జనం సాక్షి):**
నర్సా పూర్ నియోజకవర్గంలోని కొల్చారం కౌడిపల్లి నర్సాపూర్ టిడిపి పార్టీ మండల కమిటీలను ఎంపిక చేసి అధిష్టానానికి పంపించనున్నట్లు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి, మెదక్ టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి ఉప్పల అశోక్ తెలిపారు. కొల్చారం మండలం మండల అధ్యక్షుడిగా తుంగని సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా ఎండమిట్ల మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంగాపురం రామస్వామి గౌడ్, కార్య నిర్వాహక కార్యదర్శిగా సుల దన్న గారి నవీన్, కార్యదర్శులుగా ఎండి సద్దాం, కూర బోయిన మల్లేష, గంగాపురం లక్ష్మీబాయి, కోశాధికారిగా వడ్ల వీరేశం చారిలను కౌడిపల్లి మండల్ అధ్యక్షులుగా వాసర సంజీవ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా మర్దమాన్ లింగం ప్రధాన కార్యదర్శిగా వడ్ల వైకుంఠం కార్య నిర్వహక కార్యదర్శి వాసర నరేందర్ కార్యదర్శులు బీస సంజీవ గువ్వల పెంటయ్య భూమా గౌడ్ కోశాధికారిగా వాసర అరుణ్ కుమార్ లను నర్సాపూర్ మండల అధ్యక్షుడిగా గాజుల ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ కార్య నిర్వాహక కార్యదర్శి కొండి కుమార్ కార్యదర్శి సంతోష్ గుప్తా కోశాధికారి బాబు లను అధిష్టానానికి పంపించినట్లు తెలిపారు . కార్యక్రమానికి మల్లేష్ గౌడ్, సంజీవులు రామస్వామి గౌడ్, వీరేశం, కృష్ణ, గాజుల ప్రవీణ్, గుమ్మడి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- తహసిల్దార్‌కు వినతి**

**శివ్వంపేట మే 9 జనంసాక్షి:**



మండల పరిధిలోని చిన్న గొట్టివంంక్ల బయన్న చెరువు శిఖం భూమిలో వాయిల్ కుంట, కొంవంమ్మరి కుంటలో అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని శుక్రవారం తాహసిల్దార్ కమలాద్రికి రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మాజీ ఎమ్మెల్యే 2013లో అక్రమంగా తమ కుటుంబీకులు చనిపోయిన వారి పేరు మీద ఉన్న భూమిని పట్టాదారుల ప్రమేయం లేకుండానే ఆ మాజీ ఎమ్మెల్యే అక్రమంగా 46 ఎకరాలు బినామీ పేర్ల మీద పట్టా చేసుకొని బోర్లు వేసి పంట అందులో వ్యవసాయం వేసుకుంటూ, అప్పటి నుంచి సదరు మాజీ ఎమ్మెల్యే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని తాహసిల్దార్ కు రైతులు వినతిపత్రం సమర్పించారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతంకై పూజలు



**మల్దకల్ మే 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కమిషనర్ ఆదేశముల ప్రకారం ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శుక్రవారం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానముయందు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒకరు ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీ యులు పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణ అధికారి ఎం సత్య చంద్రారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,చంద్రశేఖర రావు,మద్దెల బండ నారాయణ, ఈరన్న, రాముడు, ఉప్పరి నారాయణ, కొంకతి నరేందర్, నాయకి మధు,అశోక్, శీను తదితరులు పాల్గొన్నారు.

**పాకిస్తాన్‌పై భారత్ గెలవాలని పూజలు**

**రాయికోడు, మే 9, (జనం సాక్షి)**
సిందూర్ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్‌పై జరుగుతున్న యుద్ధంలో భారత్ అన్ని విధాల గెలవాలని, ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతం చేయాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన



రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ సతీష్ కులకర్ణి,ఈవో శివరుద్రప్ప ఆధ్వర్యంలో పలువురు అర్చకులు, భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ పై జరుగుతున్న యుద్ధంలో భారత్ సైన్యంకు ఎలాంటి హాని జరగకుండా అన్నిట్ల గెలవాలని మొక్కుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఇందూరు కృష్ణ, పలువురు అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గుర్తింపు కార్డు నమోదుకు శ్రీకారం : ఏవో

**శివ్వంపేట మే 9 జనంసాక్షి:**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు కార్డు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రైతు గుర్తింపు కార్డు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖ వారికీ అందించాలని ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం అలాగే ఆధార్ కార్డు నెంబరు, ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాలన్నారు. దీంతో మీ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుందని, ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్యను రైతులకు అందజేయబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు పీఎం కిసాన్ సమ్మన్ నిధి, ఫసల్ బీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో విశిష్టసంఖ్య ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని ఏవో అన్నారు.

# స్పీడు బ్రేక్ కట్టలను తొలగించాలి : సిఐటియు

**వనపర్తి,మే09(జనంసాక్షి):**



వాహనదారులకు పాద చారులకు ప్రమాద భరితంగా మారిన రోడ్డు స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని సిఐటియు పాన్ గల్ మండల కన్వీర్ సూర్యవంశం రాము ఆర్అండ్ బీ అధికారులను కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బ్రేక్ కట్లను తొలగించి ప్రయాణికుల ఇబ్బందులు కలుగకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థలు, దేవాలయాలు, ప్రజలు ఎక్కువగా సంచరించే రద్దీ ప్రాంతాలలో బ్రేక్ కట్టలను ఏర్పాటు చేయాలని, కానీ జన సాంద్రత లేని చోట్ల గ్రామాల మధ్యలో బ్రేక్ కట్టలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాదారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు.బ్రేకట్టలు ఏర్పాటు చేస్తే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను అడగగా, ఆయా రోడ్లు తమ పరిధుల్లో లేవంటూ పంచాయతిరాజ్, రోడ్లు భవనాల శాఖల అధికారులు జవాబు చెబుతూ బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు. సంబంధిత అధికా రులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు

**- సీఐ రామ్ లాల్**

**మక్తల్, మే 09 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని జాతీయ రహదారి 167పై రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అందజేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జాతీయ ప్రధాన రహదారిపై రైతులు, ప్రజలు ధాన్యాన్ని ఎండ పోస్తూ వాహనాలను ట్రాక్టర్లను బైకులను ఆటోలను అలాగే రోడ్డుపై నిలపడం వల్ల రాత్రి సమయంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా మక్తల్ సీఐ రామ్ లాల్ వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అందజేశారు. వాహనాలను రాత్రి సమయంలో రహదారిపై నిలపడం వల్ల వాహనాలు గమనించకుండా వెళ్లి వాటిని ఢీకొనడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రైతులు సాధ్యమైనంతవరకు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు, ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**మెదక్ జిల్లా బ్యూరో, మే 9 (జనం సాక్షి):**
తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు..తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## చేర్యాలలో కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ రాజేష్



**చేర్యాల మే 09 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ రాజేష్ చేర్యాలలో సందడి చేశారు. శుక్రవారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రావడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల బాధలు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను చేతనం చేస్తున్న రాజేష్‌కు చేర్యాల ప్రాంత కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితునికి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడి పరామర్శ



**చేర్యాల మే 09 (జనంసాక్షి) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సౌడమైన స్వామి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చేర్యాల ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుడూరు బాలరాజు హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట అరెపల్లి లక్ష్మణ్, గద్దం నరేష్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**జడ్చర్ల, మే 9 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో భర్తకు భార్య నిప్పంటించిన ఘటనలో గాయపడిన చింతకుంట రాములు చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో గత ఆదివారం రాత్రి రాములుపై అతని భార్య తిరుపతమ్మ పెట్రోలు పోసి నిప్పంటించడంతో తీవ్రంగా గాయపడిన రాములును జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు చేస్తున్నారు.

## చేనేత కళాకారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం

**- జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య**

**గద్వాల నడిగడ్డ, మే 9 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అందించే పురస్కారాలకు చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి ఇక్కత్, డ్రెస్, జనరల్ వెరైటీస్, నారాయణపేట,గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని చెప్పారు. వీవింగ్ కేటగిరీలో 2024 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు రూ. 25,000/-ల నగదు పురస్కారము, ప్రశంశా పత్రము, మెమెంటోతో పాటుగా శాలువాతో సత్కారం మొదలగునవి బహుకరించబ డుతాయని తెలిపారు. డిజైనింగ్ కేటగిరీలో 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలన్నారు.దరఖాస్తు చేసుకునే కళాకారులు తాము తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్‌గా గద్వాలలోని ఐడి ఓసిలో ఉన్న తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. నమూనాగా పంపే వస్త్రము అమ్మకం చేయరాదని, తయారు చేసిన వస్త్రము లేదా డిజైన్ తానే స్వయంగా రూపొందించి నట్లుగా స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, మే 15లోగా దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలుగా పంపించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపించనున్నట్లు వివరించారు.

# జర్నలిస్ట్ కుటుంబాలకు లక్ష చొప్పున చెక్కుల పంపిణీ

**మెదక్ జిల్లా బ్యూరో, మే 9 (జనం సాక్షి):**
జిల్లాలో ఇటీవలి కాలంలో వివిధ కారణాల చేత మరణించిన ముగ్గురు జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ నిధి ద్వారా ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు మంజూరుకాగా మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిల చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలో గల మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 38 మంది జర్నలిస్ట్ వివిధ కారణాల చేత మరణించగా వారి కుటుంబ సభ్యులకు, 8 మంది గాయపడిన, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మెదక్ జిల్లాకు



సంబంధించి సందాయిపేట చంద్రశేఖర్ గౌడ్ (మెదక్ పట్టణం), మల్లేశం (కుల్చారం), రాజయ్య (తుప్రాన్) ఉన్నారు. వీరి కుటుంబాల అకౌంట్ లో ఈనెల నుండి 3 వేల రూపాయల పింఛన్ జమ కావడం ప్రారంభమైంది. వీరి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేయించిన మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి, సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీకి టీయూడబ్ల్యూజె మెదక్ జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాళ్ చారి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జి. శ్రీనివాస్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, ఐ జె యూ సభ్యులు బుక్క అశోక్, రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి, మిన్పూర్ శ్రీనివాస్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెబుతున్న భారత ఆర్మీ

**బిఆర్ఎస్ నాయకులు తుక్కాపూర్ ఆంజనేయులు**



**కొల్చారం, మే 9 (జనం సాక్షి):** ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత ఆర్మీ తగిన గుణపాఠం చెబుతున్నారని భారత్ ఇప్పటివరకు దాదాపు 9 ఉగ్రవాదా శిబిరాల పైన దాడి చేసి ధ్వంసం చెయ్యడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. కోట్ల భారతీయులు భారత ఆర్మీకి కృతజ్ఞులుగా ఉంటూ, వారు ఏ పిలుపు ఇచ్చినా శిరసావహించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు.

## అక్రమ నిర్మాణాలపై బిఆర్ఎస్ నేతల ఆరోపణలు అవాస్తవం

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**

**సదాశివపేట మే9 (జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో రోడ్డుపై అక్రమంగా లిఫ్ట్ నిర్మాణం చేపడుతూ ఇతరులపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు చేయడం సరైంది కాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని అతను చేస్తున్న అక్రమాలను కప్పిపుచ్చుకోవ డానికి ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలోని 16వ వార్డులో అక్రమంగా రోడ్డుపైన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ లిఫ్ట్ నిర్మాణం చేపట్టడంతో ,వార్డు ప్రజల కోరిక మేరకు ప్రజల పక్షాన చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు, జిల్లా అధికారులకు వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు. వివిధ దిన పత్రికల్లో తనపై వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, గతంలో తాను మిలిటరీలో పనిచేసి వచ్చిన తర్వాత ప్రభుత్వం తనకు జీవనోపాధి కోసం ఎకర ప్రభుత్వ భూమి ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్,స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లు కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నాగరాజ్ గౌడ్, గుండు రవి, శంకర్ గౌడ్, ఆత్మకమిటీ డైరెక్టర్ రాములు, మహమ్మద్ అనీస్,నాయకులు షాజి, విష్ణువర్ధన్ రెడ్డి, వజీద్,వీరన్న, గుజ్జరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ ముందు రైతుల ధర్నా

**వ్యవసాయ భూమి కబ్జా చేశారని ఆరోపణ..**
**మా భూమి మాకు ఇవ్వాలని పట్టు బట్టిన రైతులు..**
**లేకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ ఆందోళన..**



**వెల్దండ మే 09 (జనంసాక్షి) :**
మా పేరు మీద ఉన్న పట్టా భూమి మాకే చెందాలని శుక్రవారం వెల్దండ మండలం రాచూరు గ్రామపంచాయతీ పరిధి, తిమ్మినోని పల్లి గ్రామ సమీపంలో ఉన్న అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ ముందు రైతులు మల్లమ్మ రాములు కొందరు రైతులతో కలిసి ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మల్లమ్మ, రాములు విలేకరులతో మాట్లాడారు. రాచూర్ శివారులోని సర్వే నెంబర్లు 238,239 లలో 3-30 గుంటల భూమి మా పేరు మీద ఉందని,మా భూమి మాకు ఇవ్వకపోతే ఆత్మహ త్య చేసుకుంటామని,ఆవేదన వ్యక్తం చేశారు. 2006 వ సంవ త్సరంలో రాచూర్ గ్రామానికి చెందిన కొందరు రైతుల దగ్గర భూమి కొన్నమని ఆ తర్వాత మాకు తెలియకుండా మా భూమిని కొందరు మోస పూరిత కాగితాలతో అమ్ముకుని మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం మా భూమి అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ వారి ఆధీనంలో ఉందని, ప్రస్తుతం చట్ట ప్రకారం పాసు పుస్త కాలు మా పేరు మీద ఉన్నాయని తెలిపారు. అధికారులు గ్రామ పెద్దలు న్యాయం చేయాలని కోరారు.

## 'జవాన్ మురళి నాయక్‌కు ఆత్మకు శాంతి చేకూరాలి'

**సిద్దిపేట మే 9 (జనం సాక్షి)**



సిద్దిపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మురళి నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్పీ హాస్టల్ నుండి ముస్తాబాద్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి వీర జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూక్యా భిక్షపతి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగు నాయక్ రమేష్ నాయక్,శ్రీనివాస్ నాయక్, సత్యనారాయణ నాయక్, పరశు రాముల నాయక్ నాగరాజు నాయక్,ముని నాయక్,గోపి నాయక్, గోవర్ధన్ నాయక్ సాయి నాయక్ సంతోష్ నాయక్ నవీన్ నాయక్ గిరిజన నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ సీ.సీకోట నూతన కమిటీ ఎన్నిక



**చేర్యాల మే 09 (జనంసాక్షి) :**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీసీ కోట గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రకటించారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా ఇమ్మడి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పుల్ల కుమార్, కోశాధికారిగా కామల్ల అయిలయ్య, కార్యవర్గ సభ్యులుగా పొన్నబోయిన విఠలయ్య, గుంటి ఎల్లయ్య, చెటుకూరి చంద్రయ్య, బింగి అయిలుమల్లు, బింగి రామలింగయ్య, బింగి బాలయ్య, చెటుకూరి కనకయ్య, బింగి రామయ్య, బింగి బీరయ్య, బింగి బాలప్ప 13 మందితో కమిటీ ఎన్నుకున్నట్లు ప్రకటించారు.